నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

శనివారం 2 మార్చి 2024 : పేజీలు 10

## కేంద్ర సాయుధ బలగాలకు వసతి సౌకర్యం కల్పించాలి

**-జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్**



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** ఎన్నికల విధులలో భాగంగా జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గానికి రానున్న కేంద్ర సాయుధ బలగాలకు వసతి సౌకర్యం నిమిత్తం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తెలిపారు శుక్రవారం స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డిఎస్పి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు అనంతరం ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గ విధుల్లో పాల్గొనే కేంద్ర సాయుధ బలగాలకు కల్పించాల్సిన వసతి ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పరిశీలించారు. జమ్మలమడుగు పట్టణం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ను జిల్లా ఎస్పీ పరిశీలించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. కేంద్ర బలగాల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జమ్మలమడుగు డి.ఎస్పీ టి.డి యశ్వంత్ ను ఆదేశించారు. జమ్మలమడుగు డి.ఎస్.పి డా. టి.డి యశ్వంత్, ట్రైనీ డి.ఎస్పీ శ్రీకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జి.రాజు, జమ్మలమడుగు సి.ఐ కరుణాకర్ ఎస్పీ వెంట ఉన్నారు.

# పేదరికంతో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదు

**- కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**-2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి "జగనన్న విద్యా దీవెన" పూర్తిస్థాయి రీయింబర్స్మెంట్ మొత్తాన్ని విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసిన ముఖ్యమంత్రి**

**-జిల్లా వ్యాప్తంగా అర్హులయిన 44,876 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.34.52 కోట్లు జమ**

**కడప, మేజర్న్యూస్:** పిల్లల చదువులు తల్లిదండ్రులకు ఏ మాత్రం ఆర్థిక భారం కాకూడదనేదే.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గం బహిరంగ సభ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా.. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి.. "జగనన్న విద్యా దీవెన" పూర్తి రీ యింబర్స్ మెంట్ లబ్ది మొత్తాన్ని ల్యాప్ టాప్ బటన్ నొక్కి.. అర్హులయిన విద్యార్థుల తల్లుల ఖాతాలో జమచేయడం జరిగింది. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించేందుకు కడప కలెక్టరేట్ విసి హాలు నుండి.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు రాష్ట్ర పీఆర్ శాఖ సలహాదారు నాగార్జున రెడ్డి, రాష్ట్ర ఉద్యాన శాఖ సలహాదారు పి.శివ ప్రసాద్ రెడ్డి లు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని 44,876 మంది విద్యార్థులకు మంజూరయిన "జగనన్న విద్యా దీవెన" లబ్ది మొత్తం రూ. 34,52,64,997ల మెగా చెక్కును.. విద్యార్థులు, వారి తల్లులకు.. జిల్లా కలెక్టర్ గౌరవ అతిథులతో కలిసి

మిగతా 2లో

**-కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**

**-జగనన్న విద్యా దీవెన పథకం కింద అక్టోబర్, డిసెంబర్ - 2023 త్రైమాసికానికి పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ ను బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో జమ చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి**

**-జిల్లా వ్యాప్తంగా అర్హులయిన 31,478 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.24.80 కోట్లు జమ**

**అన్నమయ్య మేజర్ న్యూస్:** పేదరికంతో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని జగనన్న విద్యా దీవెన పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రు నుంచి జగనన్న విద్యా దీవెన పథకం కింద అక్టోబర్, డిసెంబర్ - 2023 త్రైమాసికానికి సంబంధించి పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగింది. రాయచోటి కలెక్టరేట్ విసి హాలు నుండి.. జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సోషల్ వెల్ఫేర్ డిడి జాకీర్ హుస్సేన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సందప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి స్థాయి ఫీజు రీయింబర్సు మెంటు పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడం విద్యార్థుల అదృష్టమని ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

మిగతా 2లో








## ఎండలు బాబోయ్ ఎండలు..

**-తారెత్తిస్తున్న ఉష్ణోగ్రతలు**

**- విలవిలలాడుతున్న ప్రజలు**



**చక్రాయపేట, మేజర్ న్యూస్ :** మండు వేసవి అరవించక ముందే ఎండలు భక్తుమంటున్నాయి. తారెత్తిస్తున్న ఉష్ణోగ్రతలకు ప్రజలు విలవిలలాడుతున్నారు. ఈ ఏడాది ముందస్తుగా వేసవి ప్రవేశించిన ట్లుగా ప్రజలు వాయిస్తున్నారు. సాధారణంగా శివరాత్రి పండుగ తర్వాత వేసవి మొదలు కావడం ఎండలు ఉష్ణోగ్రతలు పెరిగిపోవడం సహజం. దాదాపు మే 20వ తేదీ వరకు వేసవికాలం ఉంటుంది. అనంతరం నైరుతి రుతుపవనాలు ప్రవేశించే సమయం దగ్గర పడే కొద్ది ఎండలు డబ్బు ముఖం పడతాయి. జూన్ మొదటి వారంలో ప్రవేశించే నైరుతి రుతుపవనాల ప్రభావం వల్ల కాసింది చినుకులు( తొలకరి జల్లులు) వస్తే వాతావరణం చల్లబడుతుంది, వేసవి తాపానికి అల్లాడిన ప్రజలకు కూడా ఉపశమనం లభిస్తుంది. ప్రస్తుతం శివరాత్రి పండుగ ఇంకా పది రోజులు ఉండగానే ఎండలు ఆరెత్తిస్తున్నాయి. ఉదయం ఎనిమిది గంటల నుంచి ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం నుంచి వాతావరణ మార్పుతో పాటు ఎండలు, ఉష్ణోగ్రతలు పెరగనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించడంతో ప్రజలు అప్రమత్తం కావాల్సి ఉంది. విపరీతమైన ఎండలకు తిరిగేవారికి డయేరియా వంటి వ్యాధులు సంభవిస్తాయని వైద్యులు చెబుతున్నారు. రెండు రోజుల నుండి డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరగనున్నట్టు వాతావరణశాఖ వెల్లడించింది. మార్చి రెండో వారం నుంచి ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని పేర్కొన్నది. మరోవైపు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశమూ ఉన్నదని తెలిపింది. ఎండల

మిగతా 2లో

### సబ్ రిజిస్టర్ కార్యాలయంలో

## అక్రమంగా లీజు రిజిస్ట్రేషన్..

**-రిజిస్ట్రేషన్ను అడ్డుకున్న బహుజన యువసేన...**



**మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లె సబ్ రిజిస్టర్ కార్యాలయంలో శుక్రవారం జెడ్పిసిసిచే రీలింగ్ అండ్ టెస్టింగ్ యూనిట్లకై కేటాయిస్తున్న స్థలాలను అనర్హులకు లీజ్ రిజిస్ట్రేషన్ చేస్తుండగా బహుజన యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు పుణీత్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సిరికల్చర్ అధికారులు అధికార పార్టీ ప్రలోభాలకు తలొగ్గి అర్హులకు కాకుండా అనర్హులకు ప్రభుత్వం రీలింగ్ అండ్ టెస్టింగ్ యూనిట్లకై 75% చెల్లిస్తూ, 25% బెనిఫిషర దగ్గర తీసుకుని కేటాయించే స్థలాలని అనర్హులకు కేటాయిస్తూ ప్రొసీడింగ్స్ ఇచ్చారన్నారు. దీనిపై నిరసన కార్యక్రమం చేస్తూ సంబంధిత అధికారులకు వినతి పత్రాలు ద్వారా ఫిర్యాదు చేసి, కోర్టు నోటీసులు కూడా పంపడం జరిగిందని చెప్పారు.

మిగతా 2లో

# రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ గెలుపు తథ్యం

## -ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు శుక్రవారం రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ గెలుపే తథ్యమని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. జమ్మలమడుగు టౌన్ 16వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ జనంతో మమేకమై ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి గడప గడపకు వైసీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, ప్రజలు సమస్యలను తెలుసుకుంటూ మరొకసారి జగనన్నను ముఖ్యమంత్రి గెలిపించుకోవలసిన భాద్యత మన అందరిదే అని తెలిపారు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాల సంక్షేమపథకాలతో రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ జగనన్నకు ఓటు వేసి వేయించి గెలిపించాలని ప్రజలను కోరారు. అలాగే క్రమం తప్పకుండా పెన్షన్లు ఆటో కార్మికులకు పేద బడుగు బలహీన వర్గాల వారికి సమన్యాయం చేస్తున్న ఏకైక వ్యక్తి మన ముఖ్యమంత్రి జగనన్నని తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతికి విఘాతం కలిగించే చర్యలను అరికట్టండి

## - ఎస్పీకి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వినతి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గంలో తెదేపా మేనిఫెస్టో విషయాలను అంటించిన గోడపత్రికలపై రంగువేసినటువంటి నిందితులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కి రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పత్రిక మూలంగా సమాచారాన్ని తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ఉన్నటువంటి విషయాలను ప్రజలకు తెలియజేస్తూ వాల్ పేపర్స్ ముద్రించి వివిధ ప్రాంతాలలో అంటించడం జరిగిందని వాటిని గురువారం రాత్రి కొంతమంది దుండగులు ముద్రించిన వాల్పేపర్స్ పైన అవి కనిపించకుండా రంగు పూయడం జరిగిందని, తొండూరు పార్నపల్లి పైడిపాలెం తదితర ప్రధాన రహదారులలో ఈ విషయాలు చోటు చేసుకోవడం జరిగిందని, ఇవన్నీ కూడా సీసీ కెమెరాలు ఉన్నటువంటి ప్రాంతంలో నమోదు అయ్యాయని వాటిని పరిశీలిస్తే ఈ సంఘటనకు పాల్పడిన వ్యక్తుల వివరాలు తెలుస్తాయని రానున్న ఎన్నికల నేపథ్యంలో ఇలాంటి ఘటనలు శాంతికి విఘాతం కలిగిస్తాయని కావున వీటన్నిటిని పరిగణములోకి తీసుకొని ఈ నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# హంస వాహనంపై రంగనాథ స్వామి

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని శ్రీరంగనాథ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతుండగా శుక్రవారం హంస వాహనంపై శ్రీ రంగనాథుడు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు రాజేష్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ చైర్మన్ సుదీకర్ రెడ్డి, మరియు కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఉభయ దారులచే విశేష పూజలు నిర్వహించి అనంతరం సాయంకాల సమయాన హంస వాహనంపై శ్రీ రంగనాథుడు సతీసమేతుడై గ్రామోత్సవ నిర్వహించగా భక్తులు శ్రీరంగనామ స్మరణలతో పరవశించి కార్యకర్తల అందించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు బాబోయ్ ఎండలు..





**(మొదటి పేజీ తరువాయి)** తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు 33 డిగ్రీలు, రాత్రి 20 డిగ్రీలుగా నమోదైనట్లు వాతావరణశాఖ వెల్లడించింది.. రాష్ట్రంలో గాలులు గంటకు 6 నుంచి 10 కిలోమీటర్ల వేగంతో వీస్తున్నాయి. పశ్చిమ తెలంగాణలో వేడి ఎక్కువగా ఉంటుందని, హైదరాబాద్‌లోనూ ఎండలు అధికంగానే ఉన్నట్టు వాతావరణశాఖ తెలిపింది. వచ్చే ఐదురోజులపాటు రాయల సీమలో వేడి వాతావరణం ఉంటుందని తెలిపింది. వేసవి ముగిసే వరకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. వీలైనంతవరకు సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణాలు మానుకోవడం శ్రేయస్కరమని వైద్యులు వ్యాఖ్యానిస్తున్నారు. ఒకవేళ తప్పని పరిస్థితులలో వెళ్లాల్సి వస్తే అందుకు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని వైద్యుల అభిప్రాయపడ్డారు. ఈ వేసవిలో డయేరియా, వడదెబ్బ, జ్వరాలు సంబంధించి అవకాశం ఉందని వారు వెల్లడించారు. మార్కెట్లో లభించే శీతల పానీయాల కంటే మట్టి పాత్రలలో నింపిన నీరు తాగడం ఆరోగ్యానికి మంచిదని వైద్యులు తెలిపారు.

# అక్రమంగా లీజు రిజిస్ట్రేషన్..

**(మొదటి పేజీ తరువాయి)** కానీ వాటన్నిటినీ పట్టించుకోకుండా డీఎస్ఓ రాజశేఖర్ రెడ్డి రెండు రోజులుగా మదనపల్లె సబ్ రిజిస్టర్ కార్యాలయంలో లీజ్ అగ్రిమెంట్ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నో ఏళ్లుగా రీలింగ్ వృత్తినే నమ్ముకుని, సొంత రీలింగ్ షెడ్లుగాని, బిల్డింగులు గాని లేకుండా అర్హత కలిగిన వారికి స్థలాలు కేటాయించకుండా, కేవలం స్థలాల కోసమే నకిలీ లైసెన్సులు, నకిలీ రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు, మరియు ఎవరికో ఉన్నా పవర్ లూమ్స్, యూనిట్లు పై లోన్లు పెట్టుకుని, ఏమాత్రం పట్టు పరిశ్రమకు సంబంధం లేని కొంతమందిని, జాబితాలో చేర్చి వారికి రిజిస్ట్రేషన్ చేయడం దారుణమని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎంక్వయిరీ చేసి, నిజంగా అర్హులను గుర్తించి, అనర్హులను జాబితాల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు చేసిన రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసి, ఇంకా చేయబోతున్న రిజిస్ట్రేషన్లు తాత్కాలికంగా ఆపి, ఎంక్వయిరీ తర్వాత అర్హులను గుర్తించి అర్హులకు స్థలాలు కేటాయించ వలసిందిగా పునీత్ కోరారు, లేనిపక్షంలో అనర్హులను తొలగించకుండా, అర్హులకు స్థలాలు కేటాయించకపోతే, పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తూ, చివరికి తాను ఆమరణ నిరాహార దీక్ష కైనా సిద్ధపడతానని పునీత్ అన్నారు, కావున వెంటనే అనర్హులైన వారి అగ్రిమెంట్ రిజిస్ట్రేషన్ ను తాత్కాలికంగా ఆపేసి, సిరికల్చర్ ఎలిజిబిలిటీ క్రైటీరియా నుతెలియజేసి, ఎలిజిబులిటీ క్రైటీరియా ప్రకారం తనిఖీ చేసి ఎవరైతే అర్హులు ఉన్నారో వారికి స్థలాలు కేటాయించాలని, అలాగే గతంలో ఎవరైతే ఈ స్థలాలు పొందారో, ఆ స్థలాలలో వారు రీలింగ్ అండ్ టెస్టింగ్ యూనిట్లు కాకుండా సొంత నివాసాలుకై, ఇల్లు కట్టుకొని, వేరే వేరే వృత్తులకు ఆ స్థలాన్ని ఉపయోగిస్తున్నారో వారిని కూడా గుర్తించి వారిపై కూడా చర్యలు తీసుకోవాలని పునీత్ కోరారు, ఈ కార్యక్రమంలో బిఓఎస్ నాయకులు చిరంజీవి, సుధాకర్, బాలకృష్ణ, ప్రవీణ్, శ్రీనివాసులు, రామాంజులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదరికంతో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదు

**(మొదటి పేజీ తరువాయి)** అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా తొలిసారిగా పూర్తి స్థాయి ఫీజు రీయింబర్సుమెంటు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. నిరుపేద విద్యార్థులకు సైతం.. ఉన్నత స్థాయి చదువులను చదివే అవకాశం ప్రభుత్వం కల్పించినందుకు లబ్ది పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. "జగనన్న విద్యాదీవెన" అనే పథకం.. రాష్ట్రంలో ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, ఆపై స్థాయి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి ముఖ్యమంత్రి అందిస్తున్న సువర్ణావకాశం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య దీవెన సాయం అందుకుని.. చదువుపై ఏకాగ్రతతో.. భవిష్యత్ లక్ష్యం పైపు అడుగులేయాని వారు ఆకాంక్షించారు. అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి విద్యా సంబందిత సంక్షేమ పథకాల ఫలాలు అందలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యం అని.. "జగనన్న విద్యా దీవెన" లబ్ధి పొందడంలో ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు ఎదురయితే... సంబందిత సంక్షేమ శాఖల జిల్లా అధికారికి తెలియజేయవచ్చునారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతీ, ఎస్సి, మైరారిటీ కార్పొరేషన్ల ఈడీలు డా. వెంకట సుబ్బయ్య, డా.వి. బ్రహ్మయ్యలు, సాంఘిక సంక్షేమ శాఖ, మైనారిటీస్, బీసీ, ఎస్సి, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని పలు డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్, నర్సింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

**(మొదటి పేజీ తరువాయి)**

తీసుకురావడం ప్రతి ఒక్కరూ ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. జగనన్న విద్యాదీవెన పథకం ద్వారా ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, ఆపై స్థాయి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి ఈ పథకం ఒక వరం లాంటిదని ప్రభుత్వం అందిస్తున్న విద్య దీవెన సాయం సద్వినియోగం చేసుకొని మీరు ఎంచుకున్న లక్ష్యం పైపు అడుగులేయాలన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేయడం జరిగిందని ఇంత మంచి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం జగనన్న విద్యా దీవెన పథకం కింద అక్టోబర్, డిసెంబర్ - 2023 త్రైమాసికానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా అర్హులయిన 31,478 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.24.80,81,198 రూపాయల మెగా చెక్కును విద్యార్థులు వారి తల్లులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీస్ శాఖ, విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని పలు డిగ్రీ, ఇంజినీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రమైన వెల్లాలలో సాగిన వైసీపీ ప్రచారం

## -ఎమ్మెల్యే సోదరునికి ఘన స్వాగతం

**రాజుపాళెంమేజర్ న్యూస్:** ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన వెల్లాల, కుమ్మర పల్లె గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి తనయుడు రాఘవేంద్ర రెడ్డికి వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. వారు ఆ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రిగా జగనన్నకు మళ్ళీ అధికారం ఇస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే ,ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ముందుగా ధ్యాన మందిరంలో ఏర్పాటుచేసిన సంజీవరాయ స్వామి కళాబింబ దారు విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం జరిగిన ప్రచార కార్యక్రమంలో ఎస్సీ కాలనీలోని చర్చి అభివృద్ధికి సహాయం అందించాలని కాలనీ ప్రజలు కోరారు. అనంతరం కుమ్మరపల్లె గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామంలో జగనన్న కాలనీలో నిర్మించిన గ్రామ వాలంటర్ వివేక్ ఆయన సోదరుడు శ్రీనివాసుల గృహప్రవేశంలో రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు. ప్రచార కార్యక్రమంలో ఉప ఎంపిపి నారాయణరెడ్డి మండల వైసీపీ కన్వీనర్ రాజారాం రెడ్డి సచివాలయాల కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి గోపాయపల్లె సర్పంచ్ జీరెడ్డి గోవర్ధన్ రెడ్డి యువ నాయకుడు ముడియం గౌతమ్ రెడ్డి మండల వైసీపీ నాయకులు కానాల బలరామిరెడ్డి, శివశంకర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, సుదర్శన్ రెడ్డి జ్ఞాననందం, రవి ,సత్యం ప్రశాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదంలో 20వేల ఆస్తి నష్టం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లె మండలంలోని కొత్తవారిపల్లిలో కాపురముంటున్న అట్లూరి కృష్ణమూ గడ్డివామికి అదే గ్రామానికి చెందిన రాము నిప్పు పెట్టడంతో అగ్నిప్రమాదానికి గురై రూ. 20 వేల ఆస్తి నష్టం జరిగినట్లు అగ్ని మాపక అధికారి జి.శివప్ప తెలిపారు. అగ్ని ప్రమాదం సమాచారం తెలియగానే విజయ్, అమీద్, రెడ్డిశేఖర్, మురళి ,రాజేంద్ర వెంటనే ఘటనస్థలంకు చేరుకుని మంటలను పూర్తిగా అర్పివేయడం జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో సుమారుగా 10వేలనష్టం వాటిల్లగా10వేల ఆస్తిని కాపాడినట్టు వారు తెలిపారు.

## మొరుసుకాపులను గుర్తించిన చంద్రబాబుకు ధన్యవాదాలు...

### -టిడిపి నాయకుడు మదన్ మోహన్ రెడ్డి

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గంలో మొరుసుకాపు రెడ్లు బలమైన సామాజిక వర్గంగా గుర్తింపు పొంది దశాబ్దాలుగా ద్వితీయ శ్రేణి నాయకులుగా కొనసాగుతున్న నేపథ్యంలో వారికి ఒక్కసారి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మొరుసు కాపు రెడ్డి దాసరిపల్లి జయచంద్ర రెడ్డికి అవకాశాన్ని ఇవ్వడం హర్షనీయమని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కు రుణపడి ఉంటామని టిడిపి మండల స్థాయి నాయకుడు ముద్దల దొడ్డి మదనమోహన్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొరుసుకాపు రెడ్లు నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గంతో పాటు ఆర్థిక అంగ బలం ఉన్నా అన్ని రాజకీయ పార్టీలు కరివేపాకు వాడుకున్న చందాన మమ్మలను ద్వితీయ శ్రేణి నాయకులుగా నేటికీ వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 60 వేల ఓట్లు కలిగిన మొరుసుకాపులను గౌరవించి టిడిపి టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తున్న చంద్రబాబు నాయుడు చరిత్రలో మిగిలిపోయాడని ఆయన ఇచ్చిన అవకాశాన్ని ఓ మొరుసుకాపు రెడ్డిగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. జయచంద్రారెడ్డిని మొరుసు కాపురెడ్లు ఐకమత్యంతో అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపి మొరుసు కాపు రెడ్ల సత్తా చాటుతామని ధీమా గా తెలిపారు.

## వారి త్యాగాలను వృధాగా పోనివ్వం

### -ఎస్సీ వర్గీకరణ సాధించి తీరుతాం

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** పోయిన వారి త్యాగాలను వృధా కానీయమని ఎస్సీ వర్గీకరణ సాధించి తీరుతామని ఎమ్మార్పీఎస్ నాయకులు బాబు జగజీవన్ రావు విగ్రహం దగ్గర నివాళు లర్పించారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు మాదిగ మాట్లాడుతూ సామాజిక న్యాయమైన మాదిగ, మాదిగ ఉపకులాల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ లక్ష్య సాధన కోసం ఎంతోమంది తమ ప్రాణాలను సైతం అర్పించారని వారి త్యాగాలను వృధాగా పోనివ్వమని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో త్వరలోనే ఎస్సీ వర్గీకరణ సాధించి అమరవీరుల ఆశయాలను నెరవేరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ వై. చిన్నయ్య, ఎంఇఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ కే కొండయ్య, నియోజకవర్గ అధ్యక్షులు కె. బాల ఓబయ్య, ఎంఎస్ పి జిల్లా నాయకులు సుబ్బ గాళ్ళ నరసింహులు, బొంతల ఓబులేసు, వై. చంద్రకుమార్, మైలవరం మండలం అధ్యక్షులు బొంతల నాగన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పాలనలో రాష్ట్ర అభివృద్ధి

### -టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి





**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 18,13, వార్డులలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పరిపాలనలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని అందుకోసం నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగిందన్నారు మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు.మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు. ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు,ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మున్సిపాలిటీలలో పన్ను శాతం తగ్గిస్తామని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివ నాథ్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి దేవగుడి యూత్,బాలపుల్లారెడ్డి,గండి శీను,దాదా పీర్,మదర్ వలి,షబ్బీర్, పరాజ్,సలీం,సద్దాం,గైబు,శామీర్, హుస్సేన్, తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు, పాల్గొన్నారు.

## పేదల వద్దకే సంక్షేమం : కౌన్సిలర్ విజయకుమార్ నాయుడు



**పులివెందుల మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ సంక్షేమ ప్రదాతగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొనియాడ బడుతున్నారని 14 వ వార్డు కౌన్సిలర్ విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరు అయినటువంటి పెన్షన్లను లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమాల్లో భాగంగా 14 వ వార్డు పరిధిలో 15 మంది లబ్ధిదారులకు పెన్షన్లను అందించారు అదేవిధంగా భయమా తోట సచివాలయ పరిధిలో 14 మంది నూతన లబ్ధిదారులకు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మరియు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి కౌన్సిలర్ కాంతమ్మ కౌన్సిలర్ ఖాదర్ బాషా గాజులు శైలజ, మరియు 22వ వార్డులో కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి, 26వ వార్డుకౌన్సిలర్ లక్ష్మీప్రసన్న, 23వవార్డు కౌన్సిలర్ కొండలరావు, ఇతర వార్డులలో ఆయా కౌన్సిలర్ చేతుల మీదుగా నూతన మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయ సిబ్బంది పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**లక్కిరెడ్డిపల్లి న్యూస్:** ఆదివారం జరగబోవు పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ సుమలత పేర్కొన్నారు.శుక్రవారం లక్కిరెడ్డిపల్లిలోని మూడు రోడ్ల కూడలిలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.0 నుంచి 5 సంవత్సరాలు గల పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు.నిండు ప్రాణానికి రెండు చుక్కల ఆధారమన్నారు.ప్రతి ఒక్కరు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలకు,బడి బయట, బస్సులో ప్రయాణం చేసే పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో దేవదానం, సూపర్వైజర్ సురేంద్రనాథ్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మంగంపేట లో ఇంటి స్థలాల ధృవీకరణ పత్రాలు వితరణ

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:**ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామ సచివాలయం నందు ఆర్ఆర్ సెంటర్-1 గ్రామ పరిధిలో గల ఆర్ఆర్-1 నందు ఇంటి స్థలాల అనుభవ ధృవీకరణ పత్రాల ను మిథున్ రెడ్డి, ప్రభుత్వ విప్ శాసన సభ్యులు కొరముట్ల చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ స్పీకర్, పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు తో పాటు మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, స్థానిక నాయకులు భరత్ కుమార్ రెడ్డి, కౌలూరి మధుసూదన్ రెడ్డి, రమణారెడ్డి,ఆర్డీవో మోహన్ రావు,సిపిఓ సుదర్శన్ రెడ్డి,వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమన వర్మ, డైరెక్టర్ శ్రీనివాసులు, సర్పంచ్ సుధాకర్ ,ఎంపిటిసి హరిబాబు, నారాయణరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, లబ్ధిదారులు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిది పేదలకు గొప్ప వరం : ఎంపీ, ఎమ్మెల్యే



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** శుక్రవారము పట్టణ స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో 13 లక్షల 60 వేల రూపాయలు విలువ గల మొత్తాన్ని సీఎం సహాయనిది నుండి మంజూరు అయిన చెక్కులను లబ్ధిదారులకు పార్లమెంట్ సభ్యులు పీవీ మిథున్ రెడ్డి, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అందజేశారు.బాలిరెడ్డి పల్లి వంకు స్నేహ,1 లక్ష 50 వేలు, ఓబులవారిపల్లి మండలం. గడ్డం పార్వతమ్మ కు80 వేలు, తిరుమలరెడ్డి ప్రణతి 11 లక్షల రూపాయలు, తుమ్మ చెట్ల పల్లి, చిట్వేలు మండలం, నాయనాల తిరుమలేష్ తేజ కు, 30 వేల రూపాయలు, చెక్కులను లబ్ధిదారులకు అందించారు.అనంతరం మిథున్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య ప్రయోజనాలు దృష్యా, ఆరోగ్యంను కాపాడుకోవడానికి , సియం సహాయ నిధి పేదలకు ఒక గొప్ప వరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, సాయి కిషోర్ రెడ్డి, చెవ్వు శ్రీనివాస్ల రెడ్డి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, ఉప సర్పంచ్ తోట శివ సాయి, జడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ, పట్టణ అధ్యక్షుడు సి హెచ్ రమేష్ సర్పంచులు ఎంపీటీసీలు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ మార్పులకు ప్రజలు సహకరించాలి

### -మున్సిపల్ కమిషనర్ వెంకటరమణారెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల పొరపాలక పరిధిలో వైయస్సార్ సర్కిల్ నుండి సత్రం బిడి వరకు అభివృద్ధి పనులలో భాగంగా ట్రాఫిక్ మళ్లింపుకు ప్రజలు సహకరించాలని పులివెందుల మున్సిపల్ కమిషనర్ వెంకటరమణారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ సర్కిల్ నుండి సత్రం బడి వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సెంట్రల్ బోలే వార్డు పనులను త్వరితగతిన పూర్తి చేయుటకు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరణ నేపథ్యంలో పోలీస్ అధికారుల సూచనల మేరకు మార్చి నెల 8వ తేదీ వరకు శ్రీరామహల్ బైపాస్ మరియు ధరణి లయోలా కాలేజీ ఇస్లాంపురం రహదారులలో ప్రజలు ప్రయాణాలు కొనసాగించి అభివృద్ధి పనులకు సహాయ సహకారాలు అందించవలసిందిగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## 1000 కుటుంబాలు వైసీపీలోకి చేరిక

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణ వైఎస్ఆర్సిపి కార్యాలయం లో రైల్వే కోడూరు మండలం ఓబనపల్లి గ్రామ పంచాయతీలోని బయనపల్లి, సింగిరి వారి పల్లి, ఎర్ర మిట్ట, ఓ కొత్తపల్లి,వడ్డి పల్లి, అరుంధతివాడ గ్రామాల నుంచి కస్తూరి ధనుంజయ నాయుడు ,పోతిన శ్రీనాథ్ ఆధ్వర్యంలో పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి ,ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు సమక్షంలో తెలుగుదేశం, జనసేన పార్టీలో నుండి 1000 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.మిథున్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి, ఒక్కొక్కరిగా అందరిని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజ రెడ్డి, టూరిజం డైరెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, మందల నాగేంద్ర, మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ నాయకులు ఎల్.వి మోహన్ రెడ్డి, సహదేవ రెడ్డి,ఉప సర్పంచ్ తోట శివ సాయి, పట్టణ కన్వీనర్ రమేష్ , నాగులు నాయుడు, ప్రతాపరెడ్డి, కస్తూరి సుబ్బరాయుడు, కస్తూరి హరినాథ్, కాకర్ల వెంకట శివ, తుంగ జయశంకర్ కృష్ణ, ఏదోటి హరి, పోలిమి గంగయ్య, సాయి క్రిష్ణ నరేంద్ర, భారీ సంఖ్యలో యువత, మహిళలు పాల్గొన్నారు.



# తంబళ్లపల్లి టిడిపి అభ్యర్థిత్వంపై చంద్రబాబు పునరాలోచించాలి

### - మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ వర్గం నేతలు విజ్ఞప్తి
### - మా నాయకుడి నిర్ణయమే శిరోధార్యమని స్పష్టం




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ అభ్యర్థనపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పునరాలోచన చేస్తున్నారని అ పార్టీకి చెందిన ఆరు మండళాల కన్వీనర్లు,సీనియర్ నాయకులు వెల్లడించారు.శుక్రవారం మదనపల్లి పట్టణం సొసైటీ కాలనీ నందు గల శంకర యాదవ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి,నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన టిడిపి కన్వీనర్లు జిట్టా వెంకటరమణ (బిల్డర్ రమణ),వై.జి.సురేంద్ర,బంగారు వెంకటరమణ,రెడ్డప్పరెడ్డి, నారాయణస్వామి రెడ్డి,నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ప్రతిపక్ష నాయకుడిగా అధికార పార్టీ నుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కొని పార్టీని ముందుకు నడిపించగలిగాడని స్పష్టం చేశారు.తీరా ఎన్నికలు సమిపించిన సమయంలో పార్టీ కోసం కష్టపడిన వ్యక్తికి కాకుండా కొత్తవారికి అవకాశం కేటాయించడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు.దీనిపై విజయవాడకు వెళ్లి చంద్రబాబు నాయుడును కలుసుకున్న పార్టీ నాయకులతో శంకర్ యాదవ్ తోను మాజీ ముఖ్యమంత్రి అన్ని విషయాలను కూలంకుషంగా తెలుసుకొ వడం జరిగిందన్నారు.అనంతరం అధినేత స్పందిస్తూ అన్ని విషయాలను పరిగణలోనికి తీసుకొని తిరిగి ఐవిఆర్ఎస్ సర్వే ద్వారా పార్టీ శ్రేణులు మరియు ప్రజాభిప్రాయ సేకరణ చేసి వారం రోజుల్లో సానుకూలమైన ప్రకటన చేస్తామని చెప్పడం పట్ల తిరిగి తమ నాయకుడికి అవకాశం ఇస్తారన్న విశ్వాసం వ్యక్తం చేశారు.నియోజక వర్గంలో పార్టీ శ్రేణులు మరియు కార్యకర్తల మనోభావాలు దెబ్బతినే విధంగా కాకుండా అధిష్టానం పునరాలోచన చేసి మంచి నిర్ణయం తీసుకుంటుందని ధీమాను వ్యక్తం చేశారు.చంద్రబాబు నాయుడు ఇచ్చిన భరోసాతోనే తాము తమ నాయకుడు అడుగుజాడల్లో నడవడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.గడిచిన నాలుగున్నర ఏళ్ళ కాలంలో చాలా నష్టపోవడం జరిగిందని,అనేక కేసులు ఎదుర్కొన్నామని,ఆర్థికంగా చితికి పోవడమే కాకుండా జైలు జీవితం గడిపామని గుర్తు చేశారు.శంకర్ యాదవ్ ను పార్టీ అభ్యర్థిగా ప్రకటిస్తే తాము కలిసి పనిచేయటానికి సంసిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.తెలుగుదేశం పార్టీని పూర్తిస్థాయిలో ఎన్నికలకు సంసిద్ధం చేసి గెలుపు దిశగా అడుగులు వేస్తున్న సమయంలో అభ్యర్థిని మార్పు చేయడం కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.తామంతా ఐకమత్యంతో ఏకతాటిపై నడిచి శంకర్ యాదవ్ ను గెలిపించుకోవ డానికి కలిసికట్టుగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఈశ్వరప్ప,ఎస్సీ సెల్ కార్యదర్శి శ్రీనివాసులు,రమణ మూర్తి,ఎస్టీ సెల్ నాయకులు నటరాజ నాయక్,మనోహర్ నాయక్, శ్రీనివాసులు,బిక్కా మధుకర్ నాయక్,వీర ఓబులేసు,చౌడప్ప యాదవ్,రామ్మోహన్ యాదవ్ మరియు నియోజకవర్గంలోని సర్పంచులు,మాజీ సర్పంచులు, యూనిట్ఇంచార్జులు,క్లస్టర్ ఇంచార్జులు, గ్రామ కమిటీ సభ్యులు తెలుగు యువత ప్రతినిధులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ కళాశాలకు న్యాక్ గుర్తింపు



**కలికిరి మేజర్ న్యూస్ :** కలికిరి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల కి న్యాక్ గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జేఎన్ టీ యూ అనంతపురం విశ్వవిద్యాలయం మరియు వాటి అనుబంద కళాశాలలకు న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు లభించిందని గత నెల నుంచి 8 వరకు అనంతపురం జేఎన్డీయూ వాటి అనుబంధ కళాశాలలో న్యాక్ బృందం పర్యటించి విశ్వవిద్యాలయం మరియు కళాశాలలోని నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందన్నారు. అనంతపురం విశ్వవిద్యాలయం మరియు వాటి అనుబంధ కళాశాలలో పరిశుభ్రత, అధ్యాపకుల బోధన తీరు, పరిశోధన విభాగాలు, మౌలిక వసతులు, కళాశాలలో అమలు చేసే విద్యా విధానాలు, ఫలితాలు, హాస్టల్లో వసతి సదుపాయం వంటి అన్ని విభాగాలను పరిశీలించడం జరిగిందన్నారు. న్యాక్ కమిటీ పరిశీలన నివేదిక ఆధారంగా ఏ గ్రేడ్ ని కేటాయించడం జరిగిందన్నారు. న్యాక్ గ్రేడ్ రావడం వల్ల యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ నుంచి విశ్వవిద్యాలయం మరియు కళాశాలల అభివృద్ధికి నిధులు రావడం జరుగుతుందని, అలాగే యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో విద్యాబోధన చేసే విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపురావడం జరుగుతుందన్నారు. దీని ద్వారా విద్యార్థులు సులభంగా ఉద్యోగ అవకాశాలను సాధించుకోవచ్చు అన్నారు. న్యాక్ ఏ గ్రేడ్ రావడం పట్ల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె త్యాగరాజన్, అన్ని విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామసభలు ఏర్పాటు చేసి ఈ క్రాప్ పంట నమోదు వివరాలు వెల్లడించాలి

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** రబీలో సాగు చేసిన పంటలకు ఈ క్రాప్ బుకింగ్ నమోదు వివరాలను గ్రామసభలు ఏర్పాటుచేసి రైతుల సమక్షంలో వెల్లడించాలని లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు జయరాణి పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతు లక్కిరెడ్డిపల్లి డివిజన్ పరిధిలోని రామాపురం, లక్కిరెడ్డిపల్లి,గాలివీడు,వీరబల్లి మండలాల్లో 9423 ఎకరాలకు ఈక్రాప్ బుకింగ్ చేయించాలని, ఈనెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు గ్రామసభలు ఏర్పాటు చేసి రైతులకు వివరాలు తెలియచేసి ఆర్బికే కేంద్రాలలో నమోదు జాబితాను అతికించాలన్నారు. ఈ పంట నమోదులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే రైతులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు ఆయా గ్రామ రైతు భరోసా కేంద్రాలలోని వ్యవసాయ సహాయకునికి అప్పగించాలన్నారు.పొరపాటున ఈ క్రాఫ్ట్ బుకింగ్ పేర్లు లిస్టులో లేకపోతే దరఖాస్తు చేసుకోవాలన్నారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సుగవాసి ప్రసాద్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ, జనసేన నాయకులు

**రాయచోటి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలోని తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీ, జనసేన నాయకులు శుక్రవారం రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ను మర్యాద పూర్వకంగా కలవడానికి వచ్చిన సందర్భంగా స్థానిక గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ని మర్యాద పూర్వకంగా కలిసి తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈకార్యక్రమంలో తంబళ్లపల్లి టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జ్ బియం.ఆర్. మండల తెలుగుయువత అధ్యక్షులు రాజు, పార్లమెంట్ రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి,జనసేన యువనాయకుడు భరత్ కుమార్,పదిలం శివ యాదవ్, నాగరాజు యాదవ్.తదితరులు పాల్గొన్నారు.





## వెలుగు సంస్థలో వృద్ధులు,చిన్నారులకు సౌకర్యాలు భేష్

– రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ధనుంజయ్ రెడ్డి కితాబు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మండలంలోని కోళ్లబైలు పంచాయతీ,అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాల వృద్ధాశ్రమంకు తిరుపతి రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ధనుంజయ్ రెడ్డి,అంగళ్లు ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ వాసుదేవ రెడ్డి,సూపరింటెండెంట్ ఉదయ్ కుమార్ రెడ్డి విచ్చేయగా వెలుగు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.ఇందులో భాగంగా ధనుం జయ్ రెడ్డి వెలుగు ప్రత్యేక పాఠశాలలోని చిన్నారులను వృద్ధాశ్రమంలోని వృద్ధులందరిని ప్రేమతో పలకరి ంచి ప్రతి ఒక్కరు ఆనందంగా, సంతోషంగా ఉండాలనీ తెలి పారు.వెలుగు సంస్థ మంచి కార్యక్రమాలను చేస్తున్నందుకు వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డిని అభినం దించారు. అనంతరం వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి వెలుగు సంస్థ యొక్కకార్యక్రమాలనువివరించారు.ఈ సంద ర్భంగాఆమెమాట్లాడుతూ ధనుంజయ్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నప్పటికీ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని,అలాగే కోవిడ్ (కరోనా) వంటి విపత్తు సమయంలో కూడా ఆక్సిజన్ సిలిండెర్లను అందజేసి,ఆ కఠిన సమయంలో ఎంతో మందిని ఆదుకున్నారని,ఇన్ని సంవత్సరాల తరువాత ధనుంజయ్ రెడ్డి వెలుగు సంస్థను సందర్శించి నందుకు వెలుగు సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ధనుం జయ్ రెడ్డికి వెలుగు సెక్రటరీ మరియు సిబ్బంది మొమెంటో అందజేసి శాలువాతో సత్కరించారు. అంగళ్లు ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ వాసుదేవ రెడ్డి విద్యార్థులకు, వారి పాఠశాలకు చేసిన అభివృద్ధి పనులు ఎనలేనివని,తన కృషికి గాను వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి మరియు వెలుగు సిబ్బంది మొమెంటోను అందజేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు సూపరిం టెండెంట్ ఎం ఉదయ్ కుమార్ రెడ్డి,వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి,వెలుగు సిబ్బంది, చిన్నారులు వృద్ధులు పాల్గొన్నారు.

## న్యాయ సాధన సభకు భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

– నేతృత్వం వహించిన ఎస్.రెడ్డి సాహెబ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఏపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలమ్మ తలపెట్టిన న్యాయ సాధన సభను విజయవంతం చేయడానికి మదనపల్లె నియోజక వర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆద్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు తరలి వెళ్లారు.శుక్రవారం స్థానిక ఇందిరా నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి మెట్రో కాంప్లెక్స్,టిటిడి కళ్యాణ మండపం, సంత రోడ్డు మీదగా బెంగుళూరు బస్టాండు ఇందిరా గాంధీ విగ్రహం వద్దకు బాణాసంచా కాల్చుతూ ప్రద ర్శనగా చేరుకున్నారు.అనంతరం ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.అనంతరం తిరుపతికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మా ట్లాడుతూ మదనపల్లె నుండి ఎపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో జరిగే సభలో పాల్గొన డానికి పెద్దఎత్తున తరలివెళ్ళడం జరుగు తొందని తెలిపారు.ఈ సభకు ముఖ్య అతిధిగా సచిన్ పైలెట్ విచ్చేస్తారని వెల్లడించారు. మదనపల్లె నియోజక వర్గం నుండి 10 కార్లు,9 బస్సులలో వెయ్యి మంది కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలువెళ్తున్నామని వివరిం చారు.షర్మిలమ్మ న్యాయ సాధన సభ విజయ వంతం చేయడంలో మదనపల్లె కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించడం జరుగుతుం దని,కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. కాంగ్రెస్‌పార్టీమాత్రమే ప్రత్యేక హోదాకు కట్టుబడి పనిచేస్తుందన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే మొట్టమొదటి అంశంగా ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తుందని చెప్పారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి హోదాను సాధించడంలో విఫలం చెందింద న్నారు.మదనపల్లె అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమేచిత్తశుద్ధితో పని చేస్తుందని వెల్లడించారు.



## వైకాపా పాలనలో రవాణకాష్టంలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

**వీరబల్లి, మేజర్‌న్యూస్:** వైకాపా సీఎం జగన్ పాలనలోఆంధ్రప్రదేశ్‌రావణాకాష్టాల తయారైందని భాజాపా రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్నాయుడు, ఓబీసీ మోర్చా జాతీయనాయకులు బత్తల రాజేష్ పేర్కొన్నారు మట్లి గ్రామంలో శుక్రవారం వారు మాట్లాడుతూ ఒక్క సారి సీఎం జగన్ అవకాశం ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చేయకుండా దాచుకో దోచుకో అన్నలాగా పరిపాలించా న్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ మాది చెప్పుకునే తెలుగు వారు ప్రస్తుతం చెప్పుకోలేకున్నా నిన్నారు. రాజధానిఏదిమాకుఅనిఅందరుహేళన చేస్తున్నా న్నారు. వరదలకు కొట్టుకు పోయిన అన్నమయ్య, పింఛా డ్యాంలు నేటికి పూర్తి చేయక పోవడంతో ప్రస్తుతం ఈ ప్రాంతం అంతా కరవుగా మారింద న్నారు. ఇసుక తరలించిన సొమ్ములో సగభాగం ఖర్చు చేసి ఈ డ్యాంలు పూర్తి అయ్యేవన్నారు. మన ఇసుక కర్ణాటక రాష్ట్రానికి తరలించి కోట్లు గడిస్తున్నారని ప్రజాప్రతినిధులపై మొండి పడ్డారు. వైకాపా పాలనలో సామాన్యులు బ్రతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ధరలు విపరీతంగా పెంచి ఇబ్బందులకు గురి చేశారన్నారు. మద్యపాన నిషేదం అని ప్రజలను మభ్యపెట్టి సీఎం

# వైయస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలుద్దాం

నూతన పెన్షన్ల పంపిణీ – మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరు అయిన పెన్షన్లను మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి కమిషనర్ రమణారెడ్డి మరియు ఆయా వార్డుల కౌన్సిలర్ చేతులమీదుగా పెన్షన్లనుపంపిణీచేశారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో అవ్వ తాతల పెన్షన్లు వృద్ధాప్య పెన్షన్లు ఇతర సామాజికంగా మంజూరు అయినటువంటి నూతన పెన్షన్లను ఆయా వార్డు పరిధిలో నూతన పెన్షన్ లబ్ధిదారులకు ఆయా సచివాలయ పరిధిలో కౌన్సిలర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వివిధ సామాజిక పెన్షన్ల పెంపులో భాగంగా ఇప్పటికే అర్హత సాధించినటువంటి నూతన లబ్ధిదా రులకు ఈ నెల ఒకటో తేదీ నుండి పెన్షన్లను అందజేయడం జరిగిందని వాటిలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 153 నూతన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేయడం మంచి శుభ పరిణామమని ఇలాంటి సంక్షేమ పరంపర కొనసాగాలంటే రానున్న కాలంలో జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండవలసినటువంటి అవసరం ఎంతైనా ఉన్నదని తెలియజేశారు ఈ సందర్భంగా పెన్షన్‌అందుకున్నటువంటి లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో మాత్రమే ఇలాంటి సంక్షేమ పరంపర కొనసాగడం జరుగుతోందని మళ్లీ ముఖ్యమంత్రి కి అండగా నిలిచి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ పార్లపల్లి కిషోర్ లక్ష్మి భార్గవి లక్ష్మీ ప్రసన్న వేగం కొండలరావు గాజుల శైలజ శ్యామల మరియు సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



# టీడీపీ,జనసేన నాయకులు కలిసికట్టుగా పని చేద్దాం...



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జయచంద్ర రెడ్డి

**పెద్దమండ్యం , మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీ–జనసేన ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పోతుల సాయినాథ్ శుక్రవారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ముందుగా జయచంద్ర రెడ్డి మాసబావి దగ్గర చదివింపులు, రామాలయం దగ్గర పూజ కార్యక్రమం తరువాత సభను ఉద్దేశించి ప్రసంగించారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు, యువత కు ఉద్యోగాలు కోసం ఒక ఫ్యాక్టరీ తీసుకు వస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిచి మన నాయకుడుచంద్రబాబునాయుడుకుతంబళ్లపల్లెనియోజకవర్గాన్ని బహుమతిగా అందజేద్దామన్నారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ లు, మాజి ఎంపీటీసీ, మాజి జడ్పీటీసీ, జనసేన నాయకులు, రాష్ట్ర కార్య నిరవాహక కార్యదర్శి, తెలుగుదేశం యువత అధ్యక్షులు , కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో 40 లక్షల తో సిమెంట్ రోడ్డు డ్రైనేజీ కాలువలకు, గోపవరం పంచాయతీ హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు సిమెంట్ రోడ్డు కొరకు, ప్రొద్దుటూరు ఆర్టీఓ ఆఫీస్ వద్ద గల జగనన్న లేఅవుట్ ఎంఐజీ ఆర్చికిభూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీదేవినాగరాజు,వైఎస్ఆర్సిపిరాష్ట్రఅదుపుకార్యదర్శిశ్రీ పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ నాగ శేషా రెడ్డి, జేసిఎస్ కో–ఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రా రెడ్డి,15వ వార్డ్ కౌన్సిలర్ కంకర సుబ్బారెడ్డి, వార్డు వైఎస్ఆర్సిపి నాయకుడు శివకుమార్ యాదవ్, కౌన్సిలర్ పిట్ట బాలాజీ, గోపవరం పంచాయతీ సర్పంచ్ గద్దెమోష,మాజీసర్పంచ్ దేవిప్రసాద్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఓబయ్య యాదవ్, మార్కెట్‌యార్డ్ కమిటీ మెంబర్ మేరీ, వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

## వేముల ఎంపిడిఓగా రాజేంద్ర ప్రసాద్

**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలం ఎంపిడిఓగా వై.రాజేంద్ర ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు.సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఇక్కడ పని చేస్తున్న విజయ రాఘవ రెడ్డి నీ కడప డి పి ఆర్ సి కి బదిలీ చేయగా,అతనికి స్థానంలో కడప జిల్లా పరిషత్‌లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న రాజేంద్ర ప్రసాద్‌నువేములఎంపిడిఓగాబదిలీచేయడంతో ఆయన వేముల ఎంపిడిఓగా బాధ్యతలుతీసుకున్నారు.అనంతరంఎంపీపీచల్లాగంగాదేవి వెంకట నారాయణ ను మర్యాద పూర్వకంగా కలిశారు.అలాగే సిబ్బంది తో సమావేశం నిర్వహించి మండల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అంతే కాకుండా వేముల సచివాలయం సిబ్బంది తో సమావేశం నిర్వహించారు,అనంతరం మబ్బుచింతల పల్లి గ్రామ సచివాలయం ను ఆకస్మిక తనిఖీ చేశారు.ఎంపిడిఓ ను కలిసిన వారిలో కొత్తపల్లి సర్పంచ్ శ్రీనివాసులు,కో ఆప్షన్ మండి మా పీరా,వేమ నారాయణ,సిబ్బంది అశోక్,రమేష్,సులోచన,సుప్రజ ఉన్నారు.



## ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడమే నిజమైన సేవ

### వివేకానంద సేవా సంస్థ



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని రామాయ పల్లె ఎస్టి కాలనీలో ఉన్న నిరుపేదలకు శుక్రవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ కార్యదర్శి నాలి ఈశ్వరయ్య మాట్లాడుతూ రెడ్డికొట్టాల గ్రామానికి చెందిన శకునాల నారాయణమ్మ తృతీయ వర్ధంతి సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఆకలితో బాధపడే వారికి అన్నం పెట్టడమే నిజమైన సేవ అని పేర్కొన్నారు.పుట్టినరోజులు, పెళ్లిరోజులు మరేదైనా కార్యాల రోజున ఇలాంటి పేదలకు అన్నదానాలు, వస్త్రధానాలు, సేవా కార్యక్రమాలు వంటివి చేయడం వల్ల మానవత్వాన్నికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రాజేశ్వరి, బొజ్జప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమం




**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** మార్చి మూడవ తేది ఆదివారం జరిగే పల్స్‌పోలియోకార్యక్రమంకుఅన్నిఏర్పాట్లుచేశామనిఅందరు ఈ కార్యక్రమంలో పాల్గొని అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లలుఅందరికి తప్పక పోలియో చుక్కలు వేపించాలని కామనూరు పిహెచ్‌సీ వైద్యాధికారి డా హనీఫ్ బాబా ఓ ప్రకటన లో ప్రజలకు విజ్ఞప్తి చేశారు . అన్ని గ్రామాలలో ని అంగన్వాడీ సెంటర్ లలో ఆరోగ్య కేంద్రాలలో బస్టాండ్ రైల్వేస్టేషన్‌నాలుగురోడ్డు కూడళ్ళల్లో ఈ పోలియో చుక్కలు వేస్తారని అందరు పాల్గొనివిజయ వంతం చెయ్యాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ కృష్ణమ్మ సూపర్ వైజర్ బి. ఏ. వర ప్రసాద్ ఫార్మాసిస్ట్ శ్రీధర్ పాల్గొన్నారు.

## సుగవాసి ప్రసాద్ బాబుకు అగస్తేశ్వర స్వామి ఉత్సవాలకు ఆహ్వానం

**రాయచోటి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పాత రాయచోటి శ్రీ దాక్షాయణి సమేత శ్రీ అగస్తేశ్వర స్వామి దేవాలయంలో జరుగు మహాశివరాత్రి ఉత్సవాలకు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబును ఆలయ కమిటీ సభ్యులు, విశ్రాంత ఉపాధ్యాయులు భక్తవత్సలం,మంజుస్వామి, మండ్ల నరేష్ ,సుదర్శన్,సాయితేజ లు శుక్రవారం ప్రసాద్ బాబు టిడిపి కార్యాలయానకెళ్ళి ఆయనకుసత్కరించిఆహ్వానించారు.ఈసందర్భంగాసుగవాసిప్రసాద్ మాట్లాడుతూమసంస్కృతి,సంప్రదాయాలనుకాపాడు కోవడంలో భాగంగా ఉత్సవాలను జరుపుకుంటాం. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది స్వామి వారి శివరాత్రి ఉత్సవాలు జరపడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక సంబంధిత కార్యక్రమాలకు నా సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు.



సుగువాసి ప్రసాద్ బాబుకి సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

# వైసీపీ ప్రభుత్వానికి టిడిపికి వ్యత్యాసం గమనించి ఓటేయాలి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రజలు ఓటు వేసే సమయంలో వైసీపీ ప్రభుత్వానికి టిడిపికి వ్యత్యాసం గమనించి ఓటేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. 15వ రోజు శుక్రవారం ఆయన, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్రా రెడ్డి కలిసి స్థానిక 14వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకే ప్రచారం ప్రారంభమవ్వగా, వార్డు లో ఎమ్మెల్యే, ఆయన సతీమణి, తనయునికి 14వ వార్డు కౌన్సిలర్ షేక్ జిలాని బాషా 9వ వార్డు కౌన్సిలర్ సత్యం, వైయస్ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ప్రతి గడప నుండి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి అపూర్వ ఆదరణ లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస నగర్ ప్రజల స్పందన అనూహ్యమన్నారు. గతంలో ఎన్నికల ప్రచారంలో సమ స్యలు, విమర్శలతో సాగే దని, కానీ ప్రస్తుతం మాత్రం ప్రజలే స్వయంగా వచ్చి మద్దతు తెలపడం విశేషమ న్నారు. ఈ వార్డులో తాము 35 కోట్ల మేర సంక్షేమం, 2 కోట్ల అభివృద్ధి పనులు నిర్వహించా మని తెలిపారు. కావున ప్రజలు గమనించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తిరిగి తనను, జగన్ ను గెలిపించాలనికోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వార్డు కౌన్సిలర్ జిలానీ బాష, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరి ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష



**వేముల మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటు వంటి ప్రజల అందరి ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని, వరుసగా రెండో సారి ప్రతి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు వేముల ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్ అన్నారు.వేముల మండలం లోని స్థానిక మబ్బు చింతల పల్లి గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం ఉదయం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమన్ని వేముల ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్ ,వైద్యాధికారి శరణ్య, ఆఫ్రిన్ అధ్వర్యంలో చేపట్టారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించాలన్న ఉద్దేశ్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వలంటీర్లు ఇంటింటికి వెళ్లి రోగులను గుర్తించి వారికి వైద్యం అందించేందుకు ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు, కంటి పరీక్షలు తదితర వైద్య చికిత్సలను ఉచితంగా అందిస్తున్నారన్నారు. శిబిరంలో ముగ్గురు వైద్యులు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. ఈ శిబిరంలో 150మందికి వైద్య పరీక్షలు మందులను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను రోగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులుబొజ్జశివ శంకర్ రెడ్డి,వెంకట రాములు, వైద్యులు శరణ్య,ఆఫ్రిన,సిబ్బంది , సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు నారాయణా స్వామీ,,డిజిటల్ అసిస్టెంట్ సాయి ద్వితేష్ వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు టిడిపిలో చేరిక



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముద్దనూరు మండలం కొలవలి గ్రామానికి చెందిన 50 కుటుంబాలను తెలుగుదేశం పార్టీ కండువాకప్పిపార్టీలోకిజమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పార్టీలో ఆహ్వానించారు. ఈ మేరకు వేణుగోపాల్, సాయి, కొండయ్య, సంజీవ్, పెద్ద కొండయ్య, ఆర్ శీను, వెంకటసుబ్బయ్య, సుధాకర్, వెంకటరామయ్య, జి గంగయ్య, పూలవర్దయ, ప్రసాదు, ధనరాజు, ఆనందరావు, ముని కుమార్, ఆలమూరి వీరబ్రహ్మం, వెంకట సుబ్బయ్య, జనార్ధన్,గంగయ్య,హరి,రాజా,రాము, లక్ష్మీనారాయణ,రవి,ధనుంజయుడు,వెంకటేష్, పెద్దవెంకటేష్,ఎన్‌వంశీ, రాజేష్, సాయి, వెంకట కృష్ణయ్య, సుధాకర్, అద్భుత్, లక్ష్మణ్, తదితర కుటుంబాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి చంద్రబాబు నాయుడుని ముఖ్య మంత్రిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వైసీపీ పరిపాలనలో ప్రజలు విరక్తి చెంది తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని భూపేష్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాహిత్య డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

### 50 మంది విద్యార్థులు,ఉపాధ్యాయులతో మెగా రక్తదాన శిబిరం - రక్తదానం చేయండి- ప్రాణదాతలు కండి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గంలోనికాజీపేట మండలం శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాహిత్య డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సహకారంతో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం సాహిత్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సంజీవరెడ్డి, శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పిఎ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంజీవరెడ్డిమాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యా యులు 50 మందికి పైగా కళాశాల ఆధ్వర్యంలో కడప రిమ్స్ వారికి రక్తదానం చేయడం జరిగిందని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని రక్త దానం చేయడం వల్ల అనేకమందికి పునర్జన్మ ప్రసాదించిన వారమవుతామని మోటివేషన్ క్లాసులు ద్వారా విద్యార్థులలో సమాజ సేవ దేశభక్తిని అలవర్చుకోవాలని గతం నుండి సాహిత్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అనేకమందికి విద్యార్థులను బ్లడ్ డొనేషన్ చేయడం జరిగిందని తెలిపారు. శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుండి అనేక రక్తదాన కార్యక్రమాలు చేయడం జరిగిందని నిరాశ్రయులకు అన్నదానం కుటుంబంలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి నిత్యవసర సరుకులు అందివ్వడంతోపాటు అనాథ శవాలకు మేమున్నామంటూ బంధువులుగా వారిని దహన సంస్కారాలు చేయడం జరుగుతుందని ఇలా అనేక సమాజ కార్యక్రమాలతో శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ముందుకు వెళ్తున్నామనితెలపడంజరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం, వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి, సమస్త సభ్యులు,మీకోసంసేవాసంస్థ పుల్లగూర విష్ణువర్ధన్, అమ్మ సేవా సమితి వాగ్దాడం శివశంకర్, శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ జాన్ సెక్రెటరీ భూమిరెడ్డి రవి కళ్యాణ్ పాల్గొనడం జరిగింది.



# రాష్ట్రంలో వైసిపి పాలన అంతమొందించాలి

## పోతుగుంట రమేష్ నాయుడు



**రాజంపేట టౌన్ మేజర్ న్యూస్ :** రాయచోటిలో మీడియా మిత్రులతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ వైసిపి పాలన అంతమొందించాలని అన్నారు అధికారంలోకి రాక ముందర వైయస్ జగన్మోహన్ రెడ్డిపాదయాత్ర చేస్తూ నేను ఉన్నాను నేను విన్నాను నేను కన్నాను అని చెప్పి కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క వర్గానికి న్యాయం చేసిన పాపాన పోలేదు నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పి మాట తప్పారు ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 తర్వాత క్యాలెండర్ మారుతుంది గాని జగనన్న ఏది మాది జాబ్ క్యాలెండర్అనినిరుద్యోగులు ఐదు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు రైతులకు రాయలసీమలో ఇన్పుట్ సబ్సిడీ డ్రిప్ ఇరిగేషన్ కి ఇస్తానని చెప్పి ఒక్కసారి కూడా ఇవ్వకపోవడం చాలా సిగ్గుచేటు అలాగే మహిళలకు రాష్ట్రంలో రక్షణ కరువైంది ముఖ్యంగా దళితులకు ఎస్సీలకు బీసీలకు వారి సబ్ ప్లాన్ నిధులు కూడా పక్కదారి పట్టించి నీ యొక్క పబ్లిసిటీ కే ఉపయోగించుకున్న తప్ప వారి అభివృద్ధికి ఏమాత్రం మీరు తోడ్పడలేదు అన్నారుఅలాగేమన అన్నమయ్య జిల్లా పార్లమెంటు సభ్యులు రెండు పర్యాయాలు అవకాశం కల్పించిన ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి పనిచేయకపోగా మరొకసారి అవకాశం ఇవ్వమని చెప్పి ప్రజలను ఏ ముఖం పెట్టుకొని అడుగుతున్నారు మిథున్ రెడ్డి గారు మీరు రాజంపేట పార్లమెంటుకు పట్టిన దరిద్రమని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు రాబోయే ఎన్నికల్లో మిమ్మల్ని ఇంటికి సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గంగిరెడ్డి గారు మాట్లాడుతూ రాయచోటి ప్రాంతం పేరుకే జిల్లా అయింది కానీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఈ ప్రాంత ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి గారు కేంద్రం ఇచ్చిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కి 376 కోట్ల రూపాయల నిధులను కూడా సక్రమంగా వినియోగించుకోలేక నిధులు తిరిగి వెల్లిపోవడం చాలా సిగ్గుపమాలిన చర్య అలాగే రావిచోట్లో కనీస మౌలిక వసతులు ఆయన రోడ్లు డ్రైనేజీ త్రాగునీరుకు ఏమి చర్య తీసుకోలేదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనం బాలాజీ జిల్లా కార్యదర్శి గుండ్లపల్లి వెంకటేష్ బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఓం ప్రసాద్ యాదవ్ బీజేవైఎం కడప జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ కుమార్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మాదా రమేష్ రెడ్డి బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరామరాజు బిజెపి నాయకులు జై చంద్ర విమర్శ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి ప్రవేశాలు..



**ములకలచెరువు,మేజర్న్యూస్ :** ములకలచెరువు ఆదర్శ పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ కవిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదర్శ పాఠశాలలలోఈ నెల, మార్చి 3 నుండి ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని, వచ్చే నెల, ఏప్రిల్ 21న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 వరకు మండలాల్లో ఉన్న ఆదర్శ పాఠశాలల్లోనే 5వ తరగతి స్థాయి సిలబస్ తో తెలుగు/ ఇంగ్లీషు మీడియములో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమంలో మాత్రమే బోధిస్తారని, చదువుకోవడానికి ఎలాంటి ఫీజులు కట్టనవసరం లేదని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష కోసం ఓసీ, బీసీ విద్యార్థులు రూ .150బీ ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ. 75 లను మార్చి 2 నుంచి మార్చి 31 వరకు నెట్ బ్యాంకింగ్/ క్రెడిట్/డెబిట్కార్డులను ఉపయో గించి పేమెంట్ గేటవే ద్వారా పరీక్ష రుసుము చెల్లించాలని తెలిపారు. తద్వారా కేటాయించిన జనరల్ నెంబరు ఆధారంగా ఏదైనా ఇంటర్నెట్ కేంద్రంలో www.cse.ap.gov.in లేదా https://apms.apcfss.in దరఖాస్తు చేసు కోవాలి. ఆబ్జెక్టివ్ టైపులో ఉన్న ప్రవేశ పరీక్షలోఓసీ, బీసీ అభ్యర్థులకు 35 మార్కులు, ఎస్సీ,ఎస్టీఅభ్యర్థులకు కనీసం30 మార్కులు సాధిం చాలి. ప్రతిభ ఆధారంగా, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సీట్లు కేటాయించబడతాయని తెలిపారు. ప్రవేశ అర్హత వయస్సు: ఓసీ, బీసీ విద్యార్థులు 01-09-2012 నుండి 31-08-2014 మధ్య, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 01-09-2010 నుండి 31-08-2014 మధ్య జన్మించినవారై ఉండాలి. సంబంధితజిల్లాలో ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల్లో నిరవధికంగా2022-23,2023-24 విద్యా సంవత్సరాలు చదివి, 2023-24 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొంది ఉండాలి.3) దరఖాస్తు చేయడానికి ముందుగా వివరాలతో కూడిన సమాచార పత్రము కొరకు www.cse.ap.gov.in, https://apms. apcfss. in చూడవచ్చని ప్రిన్సిపల్ కవిత తెలిపారు

# పరిశుభ్రతను పాటిద్దాం ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం




**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో 50 మంది వాలంటీర్లు తో కలిసి మార్చి ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు పులివెందుల మునిసిపాలిటీ పరిధి లోని 4 వ వార్డ్ నందు ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గాంధీ నగర్ అహోబిలాపురం నందు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్పెషల్ క్యాంపు ప్రారంభం నందు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వి వరప్రసాద్ , డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి , గోటూరు చిన్నప్ప, హాఫీజ్ లు హాజరయ్యారు. అనంతరంపార్నపల్లి కిషోర్, లు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ క్యాంప్ వల్ల విద్యార్థులు మంచి విలువలు, సత్ప్రవర్తన ,దేశభక్తి అలవాటు అవుతాయి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమాజం కొరకు పనిచేయాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత ప్రభావం ప్రాముఖ్యతనుతెలియజేశారుప్లాస్టిక్ నిర్మూలించాలనిప్రజలలోఅవగాహనకల్పించాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పి సి .బాలనారాయణ పిఆర్ఓ, శ్రీయుత,శ్రీనివాస్ రెడ్డి ఎన్ .శ్రీనివాసుల రెడ్డి డాక్టర్ కె.విజయలక్ష్మి పాల్గొన్నారు

# లక్ష్మీదేవి మృతి చాలా బాధాకరం..

## ఏబిఎన్ శ్రీనివాస్ సతీమణి మృతికి సాయినాథ్ శర్మ సంతాపం





**కమలాపురం మేజర్ న్యూస్ :** వైయస్సార్ కడప జిల్లా ఆంధ్ర జ్యోతి ఏబీఎన్ జిల్లా బ్యూరో ఇంచార్జ్ శ్రీనివాస్ సతీమణి లక్ష్మీదేవి ఆకస్మికంగా మృతి చెందడంతోశుక్రవారంసాయంత్రంలక్ష్మీదేవి మృత దేహంపైసాయినాథ్ శర్మ పూలమాలవేసి సంతాపం ప్రకటించి శ్రీనివాస్ ను ఓదార్చారు. రిపోర్టింగ్ రంగంలో గత మూడు దశాబ్దాలుగా ఎనలేని సేవలు చేస్తున్న శ్రీనివాస్ కుటుంబానికి ఇటువంటి విపత్కర పరిస్థితి రావడం విచారకరమన్నారు. లక్ష్మీదేవి అంత్యక్రియలకు సాయినాథ్ శర్మ 20 వేల రూపాయలు అందించారు. భగవంతుడు లక్ష్మీదేవిఆత్మకుశాంతిచేకూర్చిశ్రీనివాస్ కుటుంబానికిమనోబలం మనోధైర్యం ఇవ్వాలని కోరారు..

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ గోపీనాథ్ రెడ్డి




**వీరబల్లి మేజర్న్యూస్ :** ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తాటికుంటపల్లి సర్పంచ్ గోపి నాద రెడ్డి ఎంపీడీవో రామచంద్ర రెడ్డి లు అన్నారు శుక్రవారం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష పై సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ పథకాలు ఎవరికైనా రాకుండా ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు జగన్ అన్న సురక్ష ఎంతో మంచి పథకం అని ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి సదుపాయాలు ఉన్నాయని ఎవరు కూడా ప్రైవేట్ హాస్పిటల్లోఫీజులతోనేప్రజల భయపడుతున్నారన్నారు అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి మరియు ఆశా వర్కర్లు పలు అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన వైసీపీ ప్రభుత్వం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జి డాక్టర్ జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని అమృత నగర్, పాత అమృత నగర్ ప్రాంతాలలో "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ" పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచారు.రానున్నఎన్నికలలో ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటేసి రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి ప్రసాద్, పాల సుబ్బారాయుడు, బాబా ఫక్రుద్దీన్, రమణారెడ్డి, మారుతీ, ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ రెడ్డి విశ్వనాథరెడ్డి,రాష్ట్రా బిసి సెల్ కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, మాజీ రాజుపాలెంసర్పంచ్సానావెంకటసుబ్బారెడ్డి,వెలవలిపద్మనాభరెడ్డి, టిఎన్టీయుసి పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు , 37 వార్డ్ పొట్టిపాటి గంగాధర్, పొద్దుటూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, ద్వారకానగర్ కిట్టు,అంగడి శ్రీనివాసుల రెడ్డి, ఆచార్ల కాలనీ వీర ప్రతాపరెడ్డి,బండారు గురప్ప,చౌటపల్లి శివ నర్సింహులు,33 వార్డ్ ఉస్మాన్ , టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన సురేంద్ర నాథ్ రెడ్డి

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో నూతనంగా రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సురేంద్ర నాథ్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం శుక్రవారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయం లో పార్లమెంటు సభ్యులు, ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని,ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్లశ్రీనివాసులునుమర్యాదపూర్వకంగాకలిసిపుష్పగుచ్చం అందజేసారు. కార్యక్రమంలోఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, సాయి కిషోర్ రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్ రాజు, జెడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ముద్దులూరిసుబ్బరామరాజు,వైసీపీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి జగన్ భరోసా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీలోని పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి భరోసానిస్తున్నారని నియోజకవర్గం వైకాపా ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్ పేర్కొ న్నారు. శుక్రవారం పట్టణంలోని 6వ వార్డు పరిధిలో కౌన్సిలర్ కొండుపల్లి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగి ంది. ఈ కార్యక్రమానికి మదనపల్లి వైఎస్ ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార అహ్మద్,చైర్ పర్సన్ వి.మనుజా రెడ్డి,జెడ్పిటిసి ఉదయ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇర్ఫాన్ ఖాన్, నాయకులు నర్రి బాబాయ్, సలీం,పసుపు రవి,ఎల్ఐ సీ సుధాకర్ తది తరులు హాజం య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యరంగంలోముఖ్యమంత్రి వై.ఎస్.జగ న్మోహన్ రెడ్డి విప్లవాత్మకమైన తీసుకొచ్చార న్నారు. ఆరోగ్యశ్రీలో వ్యాధుల సంఖ్య పెంచ డం,ఖర్చు పరిధిని రూ. 25 లక్షలు పెంచడం సీఎం గొప్పతనానికి నిదర్శనమన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందజేస్తున్న ఘనత సీఎం జగన్ దేనన్నారు. అనునిత్యం ప్రజాశ్రేయస్సుకోసం పరితపిస్తున్న నాయ కుడుజగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిగా గెలిపించు కుందా మని,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదన పల్లెలో నిస్సార్ అహ్మద్ విజ యానికి కృషి చేద్దామని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలువాలంటీర్లు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం, టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు రూరల్,
మైలవరం, పెద్దముడియం
**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్
**మైదుకూరు నియోజకవర్గంలో**
ఖాజీపేట, బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్
**పులివెందుల నియోజకవర్గంలో**
సింహాద్రిపురం
**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ, కలకడ, పీలేరు రూరల్, వాయల్పాడు
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట,
ఓబులవారిపల్లి, పెనగలూరు
**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైం,
రామసముద్రం
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,తంబళ్లపల్లె, పెద్దమండెం,
కురుబలకోట

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# ఉరుసు ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పార్థనలు

### యూసుఫ్ షా ఖాదిరి దర్గాలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మండిపల్లి



**అన్నమయ్య మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, రాయచోటి పట్టణం, బండ్లపెంటలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ యూసుఫ్ షా ఖాదిరి దివానే సాహెబ్ పెద్ద దర్గా 66వ ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఉరుసు ఉత్సవాలలో భాగంగా గంథం సందర్భంగా దర్గా కమిటీ పెద్దలు ఏర్పాటు చేసినఅన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి యంపి, యంయల్ ఏ అభ్యర్థులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, సుబ్రమణ్యంలు పాల్గొన్నారు. వీరిద్దరిని దర్గా కమిటీ ప్రెసిడెంట్, మాజీ కో–ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్, కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. గంధం సందర్భంగా మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి దివానే సాహెబ్ దర్గాలో చాదర్ ను సమర్పించి చదివిం పులతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనం తరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి బండ్లపెంట దివానే సాహెబ్ దర్గా రాయచోటిలోనే కాక, ఇతర జిల్లాలలో కూడా ప్రత్యేక గుర్తింపు ఉందని, భక్తులకు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా దివానే సాహెబ్ బాబా మహిమలు ఉన్నాయని తెలిపారు. కులమ తాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దివానే సాహెబ్ ఉరుసు ఉత్సవాలలో పాల్గొని మతసామర స్యాన్నిచాటి చెబుతున్నారని తెలిపారు. అలాగే రానున్న ఎన్నికల్లో రాయచోటి హిందూ, మహ మ్మదీయ సోదరులందరూ తనను తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, ప్రతి ముస్లిం మైనార్టీలకు అండగా





ఉంటానని, వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఎల్లవేళలా తోడుంటానని ఆ భగవంతుని సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని తెలిపారు. ఈ ప్రత్యేక ప్రార్థనల్లో అభ్యర్థించారు. దర్గా కమిటీ ప్రెసిడెంట్, మాజీ కో–ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్ తో పాటు, పూల వ్యాపారి మదనీ, బాష, మాజీ సర్పంచ్ నాగేశ్వర నాయుడు, సగీర్, మస్తాన్, అష్రఫ్, షాహూల్, దర్గా షరీఫ్, ఇమ్రాన్, శివ, రమేష్, సాంబశివ రెడ్డి, కొండాలతో పాటు హిందూ, మహమ్మదీయ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## పశ్చిమ బెంగాలులో ప్రజాస్వామ్యం అపహాస్యం

– మదనపల్లెలో బిజెపి ఆధ్వర్యంలో నిరసన

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఉత్తర భారతదేశ రాష్ట్రాలలో ఒకటైన పశ్చిమ బెంగాలులో ప్రస్తుత పరిస్థితులు దేశ విభజన కాలం నాటి భయానక పరిస్థితులను తలపిస్తు న్నాయని,ప్రజలను రక్షిం చాల్సిన వారే కుట్రలకు పాల్పడుతున్నారని మదననపల్లె పట్టణ బిజెపి అధ్యక్షుడు బర్నేపల్లె రవి కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక చిత్తూరు బస్టాండ్ నందు చేపట్టిన నిరసన కార్యక్రమంలో బర్నేపల్లి రవికుమార్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ దుశ్చర్య ఎంత దారుణంగా ఉందో సందేష్‌ఖాలీలో జరిగిన సంఘట నలు తెలియజేస్తున్నాయిని పేర్కొన్నారు. అనంతరం రాజంపేట బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణ మూర్తిమాట్లాడుతూకొన్ని నెలలుగా సందేశ్‌ఖలీ గిరిజనులపై అకృత్యాలు జరుగుతుంటే మమతా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహ రించిందని, సందేశ్‌ఖలిగ్రామంపై తృణమూల్ నాయకుడు షేక్ షాజహాన్, అతని అనుచరులు దాడులుచేశారన్నారని, మహిళలపై ఇష్టాను సారంగా లైంగిక దాడులకు పాల్పడ్డారని,వారి పొలాలను



ఆక్రమి ంచు కున్నారని ఆరోపించారు. టీఎంసీకి వ్యతిరేక ంగా ఓటు వేసినందుకు పేద గిరిజన కుటుంబాల నుంచిఉపాధివేతనాలను బలవంతంగా లాక్కున్నా రన్నఆరోపణలుకూడాఉన్నా యిని గుర్తు చేశారు. అమా యకులైన గిరిజనుల మీద మమతా ప్రభుత్వంచేస్తున్నఈహింసాత్మక దాడులను బిజెపి ఖండిస్తోందని,నెలల తరబడి దాడులు జరుగుతున్న మమతా ప్రభుత్వం నిద్ర పోతోందా అని ప్రశ్నిం చారు. ఈ కార్యక్ర మంలో పట్టణ ప్రధానకార్యదర్శి కోసూరిభవాని,మురళీ మోహన్, జిల్లాప్రధాన కార్యదర్శి బాలసుబ్ర మణ్యం యాదవ్, కొండయ్య, దివాకర్,గణపతి,శంకర్,రెడ్డి, బుజ్జి, విజయ్, మల్లి కార్జున,వెంకటేష్‌రెడ్డి,సీనియర్ నాయ కులు పూల నాగరాజు,క్రిష్ణయ్య వర్మ, వెంకటేష్, వేణుగోపాల్, శ్రీ రాములు, శబరినాథ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్‌లను సన్మానం చేసిన ఎమ్మెల్యే

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లి ఆదిరెడ్డిపల్లి గ్రామ సచివాలయం వాలంటీర్‌లను సన్మానం చేసిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సర్పంచ్ బండి నాగేంద్ర పంచాయతీ లోని వాలంటీర్ ల వారి సేవలు గుర్తించి వాలంటీర్ లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డు లతో నగదు బహుమానం ప్రశంస పత్రాలతో సన్మానం చేసిన మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే రఘురామిరెడ్డి నాగిరెడ్డి సర్పంచ్ బండి నాగేంద్ర ఎంపీడీఓ రఘు ప్రసాద్ గౌస్ లాజం ఇర్షాద్ శేషు నరసింహ, చిన్న వీర భద్రుడు , గోపాల్, మల్లి, శేఖర్, క్రిష్ణ, వెంకటేష్, మరియు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేని నాగిరెడ్డిని సన్మానం చేసిన సర్పంచ్ బండి నాగేంద్ర ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# తహసీల్దార్ కార్యక్రమం వద్ద ధర్నా



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** స్థానిక మునిసిపల్శు పరిధిలో 36వ రోజు సమస్యల పరిష్కారానికి మేమంతా స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తాము తాహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా అమృత నగర్ లో దొంగ పట్టాలు తయారుచేసి స్థలాలు అమ్ముకుంటున్న వారిపై కేసులు నమోదు చేయాలి,2008 అమృత నగర్ లో2300 మందికి పట్టాలిచ్చి స్థలాలు చూపిన వారికి మౌలిక వసతులు కల్పించాలి. అనంతరం సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ 2008లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు 2300 మందికి స్థలాలు ఇచ్చారు 2018లో కొందరికి స్థలాలు ఇచ్చారుకానీ ఆ రోజు నుంచి ఈరోజు వరకుఅధికారులు కానీ పాలకులు కానీ పేదల కాలనీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు ఈరోజు కు కూడా ప్రజల సమస్యలను పక్కనపెట్టి ఎమ్మెల్యేలుగా గెలవడానికి వారి ప్రయత్నాలు వారి సమస్యలు కొరకు తిరుగుతున్నారే తప్ప 2300 మందికి సంబంధించిన మౌలిక వసతులపై మాట్లాడడం లేదని అన్నారు కావున మేమందరము 41 వార్డులో ప్రతి వార్డు నుంచి పది నుంచి 20 మంది లోపు ఎమ్మెల్యే అభ్యర్థికి నామినేషన్లు వేస్తామని బాధితులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము ముఖ్యమంత్రిజగనన్నరాష్ట్రమంతాఊర్లు నిర్మిస్తున్నానని చెప్పుకుంటున్న నాయకులు ఈ పేదల కాలనీలో మౌలిక వసతులు ఎందుకు ఏర్పాటు చేయలేకపోతున్నారు మాకు ఇచ్చిన స్థలాలలో కరెంటు మంచినీళ్లు హౌసింగ్ లోన్లు రోడ్లు ఏర్పాటు చేయాలని దాదాపు 15 సంవత్సరాల నుంచి శాంతియుతంగా అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదని సొంత డబ్బులతో రెండు లక్షల ఖర్చు చేసి బైసిమట్టాలు కొన్ని ఇండ్లు స్లాబ్ లెవల్ వరకు వేసుకున్నాము కానీ మౌలిక వసతులు కల్పించకపోవడం దుర్మార్గమని అన్నారు అక్కడ కొందరు దుర్మార్గులు పేదల స్థలాలను కబ్జా చేసి రాజముద్ర సీల్లు తయారు చేసి దొంగ పట్టాలు సృష్టించుకునిపేదలస్థలాలుయదేచ్ఛగా అమ్ముకుంటూఅదే బతుకుదెరువుగా ఏర్పాటు చేసుకొని కోట్ల రూపాయలు సంపాదించుకుంటు న్నారు వారిపై కేసులు నమోదు చేయాలి ఇక ఓర్పు నశించి మాకు ఇచ్చిన స్థలాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేసే వరకుఈదొంగలనునివారించే వరకుపెద్దఎత్తున ఆందోళనచేస్తామనిహెచ్చరించారు ఈఆందోళనలో హరివెంకటేశు నరసింహారెడ్డి శంకర్రావు హసీనాన రసింహ గోవిందమ్మ శంషాద్, షకీలా పుష్పలత సరస్వతి సుబ్బమ్మ జయమ్మ ప్యారి స్థలాలు తీసుకున్న లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఛలో సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడి అణచివేయడం దుర్మార్గం

– సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను గృహనిర్బంధం అప్రజాస్వామికం – సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సాంబశివ

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా,విభజన హామీలు అమలు చేయాలని శుక్రవారం విద్యార్థి,యువజన సంఘాలు చేపట్టిన చలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని ఎక్కడికక్కడ విద్యార్థి,యువజన సంఘం నాయకులను అరెస్టు చేయడాన్ని,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణను గృహనిర్బంధం చేయడం అప్రజాస్వామికమని అరెస్టు చేసిన వారిని తీక్షణమే విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.సాంబశివ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వస్తే అనేక పరిశ్రమలు వచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కతాయని, చదువు పూర్తయిన వారు వేరే రాష్ట్రాలకు ఉపాధి కోసం వెల్లవలసిన అవసరం ఉండేది కాదన్నారు.ఈ నేపథ్యంలో విద్యార్థి,యువజన సంఘాలు,వివిధ రాజకీయ పార్టీలు ఛలో సీఎం క్యాంప్ ఆఫీస్‌కు పిలుపునిచ్చారన్నారు.రాష్ట్రం లో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎంపీలు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విభజన హామీలు అమలు చేయాలని కేంద్రప్రభుత్వాన్నినిలదీయడంలో ఐదు సంవత్సరాలలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. రాష్ట్రానికిఅన్ని విధాల అన్యాయం చేస్తున్న బీజేపీతో చేతులు కలపడం దుర్మార్గమైన చర్య అన్నారు.



# ఎకేఆర్ తమ్ముడు కుమారుడు డా. అంకిరెడ్డి పల్లె కొండారెడ్డి మృతికి రెడ్యం సంతాపం

ఎంతో భవిష్యత్ ఉన్న డా. కొండారెడ్డి చిన్న వయస్సు లో మరణించడం అత్యంత బాధాకరం – కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పిన రెడ్యం




**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు మండలం, లెక్కలవారి పల్లె గ్రామానికి చెందిన మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్, మా అప్పుడు అంకిరెడ్డి పల్లె కొండారెడ్డి (ఎ. కె. ఆర్ )తమ్ముడు అంకిరెడ్డి పల్లె సంటి కొండారెడ్డి కుమారుడు హెూమియో డాక్టర్ అంకిరెడ్డి పల్లె కొండారెడ్డి (33) మరణం అత్యంత బాధాకరం, దురదృష్టకరం అని డాక్టర్ కొండారెడ్డి మరణాన్ని తాను జీర్ణించుకోలేక పోతున్నానని ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్త పరిచారు. డాక్టర్ అంకిరెడ్డి పల్లె కొండారెడ్డి రాజమండ్రి లో ఉంటూ ఇటీవల రోడ్డు ప్రమాదం లో తీవ్ర గాయలై రాజమండ్రిలోనికిమ్స్ఆసుపత్రిలోచికిత్స పొందుతూ మృతి చెందాడు. అనంతరం డాక్టర్ కొండారెడ్డి మృత దేహాన్ని స్వగ్రామం లెక్కల వారి పల్లె లోని వారిస్వగృహం కు తీసుకొచ్చారు. రెడ్యం శుక్రవారం స్వగ్రామం లెక్కల వారి పల్లె లోని వారి స్వగృహం లో డాక్టర్ కొండారెడ్డి మృత దేహం పై పూల మాల వేసి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్త పరిచారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.డాక్టర్ కొండారెడ్డి కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యం, స్థైర్యం, మనో నిబ్బరాన్నిఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్యం తెలిపారు.



# భారతదేశ ఎన్నికల సంఘం రూపొందించిన సి-విజిల్ తదితర యాప్‌లను డౌన్లోడ్ చేసుకోండి

జిల్లా ఎన్నికల అధికారికి సంబంధించిన సామాజిక మాధ్యమాలను ఫాలో అవ్వండి – జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

**అన్నమయ్య మేజర్‌న్యూస్ :** భారతదేశ ఎన్నికల సంఘం రూపొందించిన సి – విజిల్, తదితర యాప్ లను డౌన్లోడ్ చేసుకోవాలని, జిల్లా ఎన్నికల అధికారికి సంబంధించిన సామాజిక మాధ్యమాలను ఫాలో అవ్వాలని, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ అన్నమయ్య జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాలు భారతదేశ ఎన్నికల సంఘం రూపొందించిన యాప్‌ల ద్వారా సాధారణ ఎన్నికలు – 2024 కు సంబంధించి సమాచారం ఎటువంటి ఖర్చు లేకుండా పొందవచ్చని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారతదేశ ఎన్నికల సంఘం రూపొందించిన సి – విజిల్, నో యువర్ కాండిడేట్, ఓటర్ హెల్ప్ లైన్, సాక్ష్యం వంటి ఆపులను గూగుల్ ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని, వాటి ద్వారా చాలా సమాచారాన్ని పొందవచ్చని, ఎన్నికల సమయంలో సి- విజిల్ యాప్‌ను ఉపయోగిం చుకొని ఫిర్యాదులు చేయవచ్చన్నారు. అలాగే, త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలు 2024కు సంబంధించి సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు కలెక్టరేట్లోని సామాజిక సాంకేతికత సెల్ వారు జిల్లా ఎన్నికల అధికారికి సంబంధించిన సామాజిక మాధ్యమాలను రూపొందించారన్నారు. ఈ సామాజిక మాధ్యమాలను ప్రజలందరూ ఫాలో అయ్యి ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని పొందవచ్చు అన్నారు.ఇటువంటి సామాజిక మాధ్యమాలు యాప్ల ద్వారా స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రజలందరికీ పిలుపునిచ్చారు.




# గండ్లూరు లక్ష్మీదేవి మృతికి రెడ్యం సోదరులు సంతాపం

లక్ష్మీదేవి మృతి అత్యంత బాధాకరం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** కడప నగరం అక్కాయపల్లె శాస్త్రి నగర్ కు చెందిన ఏబిన్ బ్యూరో రిపోర్టర్ గండ్లూరు శ్రీనివాసులు సతీమణి శ్రీమతి గండ్లూరులి లిలక్ష్మీదేవి (47) చెన్నై లోని త్రిబుల్‌యం ఆసుపత్రిలో గురువారం సాయంత్రం తీవ్ర అనారోగ్యం తో మృతి చెందారు.ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి లు శుక్రవారం శాస్త్రినగర్ లోని వారి స్వగృహం లో లక్ష్మీదేవి మృత దేహం పై పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి తీవ్ర సంతాపం వ్యక్తపరిచారు. లక్ష్మీదేవి భర్త ఏబిన్ బ్యూరో రిపోర్టర్ గండ్లూరు శ్రీనివాసులను వారి కుటుంబ సభ్యులను రెడ్యం సోదరులు పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పారు. లక్ష్మీదేవి చిన్న వయస్సు లో మృతి చెందడం అత్యంత బాధాకరం, దురదృష్టకరం అని రెడ్యం సోదరులు ఆవేదన వ్యక్త పరిచారు. గండ్లూరు శ్రీనివాసులు కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యం, స్థైర్యం, మనో నిబ్బరాన్ని ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్యం సోదరులు తెలిపారు.

# పల్స్ పోలియోను విజయవంతం చేయండి

– వైద్య సిబ్బంది సమావేశంలో డాక్టర్ శ్రీధర్ రెడ్డి...



**కురబలకోట మేజర్‌న్యూస్ :** పల్స్ పోలియోను విజయవంతం చేద్దామని కురబలకోట మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా మార్చి 3వ తేదీ ఆదివారం రోజు అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుండి, 5సం లోపు పిల్లలందరికీ నిర్ధేశించిన పోలియో చుక్కలు ఆయా బూత్ లలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా 35 పోలియో చుక్కల బూత్ లు ఏర్పాటు చేశామని ఇప్పటికే ఈ కార్యక్ర్మంలో పాల్గొను వైద్య ఆరోగ్య, విద్యా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల సిబ్బందితో పాటు వాలంటీర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ఒక వేళ 3వ తేదీ ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోనట్లైతే 4 5 తేదీలు అనగా సోమ, మంగళ వారం లలో సంబంధిత బూత్ సిబ్బంది ఇంటికి వచ్చి పోలియో చుక్కలువేస్తారనితెలిపారు.కావున ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, తల్లి దండ్రులు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని, పోలియో లేని సమాజ స్థాపనకు సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆయాసకాల సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే నాయి బ్రాహ్మణుల అభివృద్ధి

టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** చంద్రబాబునాయుడు హయాంలోనే బీసీలకు భరోసా అలాగే నాయిబ్రాహ్మణులకు సంక్షేమం జరిగిందని టిడిపి బీసీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలవలి వేణుగోపాల్ అన్నారు. బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ మరియు యువనేత రితేష్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం జిల్లా నాయిబ్రాహ్మణ సాధికారిక కమిటీ సభ్యులు కొమెర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పట్టణంలోని నాయిబ్రాహ్మణ సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశంపార్టీ దేయమని అందుకు సంబంధించిన కరపత్రాలను ప్రతి ష్షాపుకు పంపిణీ చేశారు. అలాగే నాయి బ్రాహ్మణులకు వైసీపీ ప్రభుత్వం ద్రోహం చేసిందని, అభివృద్ధి మాత్రం శూన్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా బీసీ నాయకులు కోడూరు లక్ష్మీనారాయణ, గోవిందాయపల్లె కృష్ణయ్య,పి శ్రీనివాసులు,కొత్తూరు శివ, గోపవరం శ్రీనివాసులు, వనిపెంట సిద్దయ్య,రాము, అల్లినగరం వెంకటేశ్వర్లు, బద్వేలు వెంకటసుబ్బయ్య(బాబు) తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వైద్యుల సమావేశం



**ప్రొద్దుటూరు అర్జున్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర స్థాయి వైద్యుల సమావేశం ఈనెల మూడవ తేదీన ఆదివారం ప్రొద్దుటూరు లో జరపనున్నట్లు ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ జివిజి మహేష్, కార్యదర్శి డాక్టర్ హరీష్ కుమార్ లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఐఎంఎ హాలులో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణ సమీపంలోని ఎర్రగుంట్ల రోడ్డు లో ఉన్న డాక్టర్ త్యాగరాజులరెడ్డి కళ్యాణ మండపం నందు ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జోన్ 3 ప్రాంతీయ వార్షిక సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతీ మూడు సంవత్సరాలకు ఒకసారి వైద్యుల ధృవ పత్రాలు పునరుద్ధరణ చేయించుకోవాల్సి వుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో వైద్యులు వృత్తి పరంగా ఎదుర్కొంటున్న పలు విషయాలను చర్చిస్తామన్నారు. వైద్య నిపుణులు సూచనలు సలహాలు కూడా స్వీకరించేందుకు చక్కని వేదికగా ఆదివారం జరిగే సమావేశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలో ఎస్.సి. ఎస్.ఆర్. కళ్యాణ మండపం నందు నలంద విద్యాసంస్థల యజమాని నాగేశ్వరి, సోమేశ్వర రెడ్డి కుమారుడు నిఖిలేశ్వర్ రెడ్డి – జ్యోష్ణ ల వివాహానికి ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు , ఎంపి అవినాష్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి రాఘవ రెడ్డి, జే సి యస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్, చంద్రశేఖర్ స్వామి, పట్టాభి రామయ్య తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## అభివృద్ధి లక్ష్యంగా అధికారులు పనిచేయాలి : ఎంపీపీ సాయిలీల

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని ఎంపీపీ సాయి లీల అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. రాగిరెడ్డి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక చేపట్టాలని సూచించారు. అనంతరం పలువురు సర్పంచ్లు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు లోపంతో రెవెన్యూ సమస్యలు పరిష్కారం కావడం లేదని, రీసర్వే పేరుతో రెవెన్యూ అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి మోహన్ రెడ్డి, ఎంపీడీవో పోలప్ప, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, సింగల్ అధ్యక్షుడు గౌరీ శంకర్ రెడ్డి, మండల ఆర్బికే చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచులు జయచంద్ర కుమార్, రహ్మత్ బీ, అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## చైతన్య సంస్థలో ఘనంగా డ్యాన్స్ రెడ్డెప్ప జన్మదిన వేడుకలు

– చిన్నారులకు పండ్లు,బిస్కెట్లు పంపిణీ




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** గ్రీన్ హార్ట్ సొసైటీ సభ్యులు,టిడిపి జిల్లా సాంస్కృతిక కళల విభాగం అధ్యక్షులు డ్యాన్స్ రెడ్డెప్ప జన్మదిన వేడుకలు శుక్రవారం మదనపల్లి పట్టణం దేవత నగర్ నందు గల చైతన్య సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ముత్తు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రీన్ హార్ట్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ అందరినీ ఆప్యాయంగా పలకరించడం,పిలిస్తే పలికే వ్యక్తిత్వం,కలుపుగోలుతనం డాన్స్ రెడ్డెప్ప సొంతమని కితాబునిచ్చారు. అంతేకాకుండా సేవా కార్యక్రమాలలోనూ తనదైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.టిడిపి సాంస్కృతిక,కళల విభాగాన్ని బలోపేతం చేయడంలో నిర్విరామ కృషి చేస్తున్నార న్నారు.సేవా గుణం కలిగిన ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం డ్యాన్స్ రెడ్డెప్ప మాట్లాడుతూ చైతన్య సంస్థ చిన్నారుల సమక్షంలో జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. తల్లిదండ్రులు లేని,అభాగ్యులైన చిన్నపిల్లలను అక్కున చేర్చుకుని వారి అలనా పాలనా చూస్తున్న చైతన్య సంస్థ నిర్వాహకుల సేవలు అమోఘమన్నారు. భవిష్యత్తులో చైతన్య సంస్థకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. అలాగే తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గ్రీన్ హార్ట్ సొసైటీ సభ్యులు,టిడిపి నాయకులు,మిత్ర బృందానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నా నన్నారు.ఈ కార్యక్రమంలో కోనా భాస్కర్,నక్కింటి మోహన్,రెడ్డిశేఖర, ప్రభాకర్, జయ,బాలమాలి శేఖర్,హనుమంతు,రామకృష్ణ,లక్ష్మీనారాయణ,నాగరాజు,ప్రశాంత్,నాగేంద్ర నాయక్,శ్రీనివాసులు, సీబీన్ రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



**నిమ్మనపల్లి మేజర్‌న్యూస్ :** నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని శుక్రవారం రాత్రి నిమ్మనపల్లె పోలీసులు అరెస్టుచేశారు. అరెస్టుకు సంబంధించి ఎస్సై లోకేష్ రెడ్డి మీడియాకు తెలిపిన వివరాలు.. నిమ్మనపల్లె మండలంలోని నాగులయ్య గారిపల్లిలో కాపురం ఉంటున్న కే.వెంకట రమణ ఏ చిన్న బిడ్డ నాటు సారా కలిగి ఉన్నట్లు మందస్తు సమాచారం అందిందన్నారు. వెంటనే సిబ్బందితో వెళ్లి వెంకటరమణ ఇంట్లో సోదాలు చేపట్టామన్నారు. సోదాలలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న సుమారు 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని, నిందితుని స్టేషన్కు తరలించి విచారణ అనంతరం అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు